ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు


5★★

గురువారం 29 ఆగస్టు 2024

ఆకాశం..వర్ణశోభితం



కథలాపూర్, ఆగస్టు 28 : అందమైన అడవులు. ఆ మధ్యలోంచి సూర్యుడు అస్తమిస్తున్న వేళ...ఆకాశంలో అనేక రంగులు అప్పటికప్పుడే ఏర్పడి వర్ణశోభితంగా మారాయి. చీకట్లు అలుముకునే సమయం దగ్గర పడుతున్న క్రమంలో సూర్యుడి కిరణాలు ఆకాశం, భూమి వైపు ప్రసరిస్తుండగా బుధవారం సాయంత్రం ఈ అద్భుత దృశ్యం కథలాపూర్‌లో ఆవిష్కృతమైంది.



రుణమాఫీ పూర్తికి కసరత్తు

- రేషన్‌కార్డు లేని వారిపై తొలుత దృష్టి
- కుటుంబ సభ్యుల గుర్తింపునకు ప్రత్యక్ష సర్వే
- ఇప్పటికే ప్రభుత్వం నుంచి జిల్లాకు చేరిన డాటా

రేషన్‌కార్డు లేని వారిపై తొలుత ఫోకస్

కుటుంబ సభ్యుల గుర్తింపునకు ప్రత్యక్ష సర్వే

ఇప్పటికే ప్రభుత్వం నుంచి జిల్లాకు చేరిన డాటా

జగిత్యాల అర్బన్, ఆగస్టు 28: రైతును అప్పుల ఊబినుంచి బయటకు తీసేందుకు ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ పథకం వల్ల కొందరికి లబ్ధి చేకూర్చినా సాంకేతిక లోపాల వల్ల మరికొందరికి మాత్రం లబ్ధి కలగ లేదు. ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు సంబంధించిన సుమారు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా జూలై నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు మూడు విడతల్లో రుణమాఫీ చేసింది. కానీ ఈ మూడు విడతల తర్వాత కూడా జిల్లాలో అనేక మందికి రుణమాఫీ కాలేదని పలు చోట్ల రైతులు ఆందోళనలు నిర్వహించారు. ప్రతిపక్షాలు సైతం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. అయితే మాఫీ జరగకపోవ డానికి వివిధ కారణాలు, సాంకేతిక సమస్యలే అంటూ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులను సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరోసారి రుణ మాఫీ కాని రైతులకు మాఫీ జరిగేలా చూస్తామని ప్రకటించి రుణమాఫీ నిర్ధారణకు ప్రక్రియ మొదలుపెట్టింది.

రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

అందుకోసం మండలాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రైతు వేదికల ద్వారా సంబంధిత రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ ప్రక్రియ ముగియగానే ప్రభుత్వమే తమ వద్ద ఉన్న డేటాను జిల్లాకు పంపించి, ఆయా వివరాల ఆధారంగా సర్వేను చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం నుంచి వచ్చిన డేటా ఆధారంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికా రులు మండల అధికారులకు చేరవేసి, వారిని నోడల్ ఆఫీసర్లుగా నియమించి సర్వే చేపట్టాలని ఆదేశించారు. మండల అధికారులు లేని చోట సీనియర్ ఏఈవోలకు బాధ్యతలు అప్పగించి వారికి ప్రభుత్వం అందించిన లాగి న్ ద్వారా రైతుల ఇళ్లకు వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆధా ర్ కార్డులు పరిశీలించి, తప్పుడు సమాచారం లేకుండా అఫిడవిట్ విధానంలో ప్రభుత్వం పత్రంలో అడిగిన సమాచారం మేరకు ఆ కుటుంబ సభ్యులు వివరాలను నమోదు చేస్తూ, వారితో ఓ సెల్ఫీ ఫొటోను అప్‌లోడ్ చేస్తు న్నారు. ఈ విధానం ద్వారా రుణమాఫీకి అనర్హ తకు గురైన కుటుంబ సభ్యులను గుర్తించి ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు రుణమాఫీ నిర్ధారణను చేయనున్నారు.

20 మండలాల నుంచి సుమారు 4వేలు..

వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌ల ద్వారా జిల్లాలోని 20 మండలాలకు సంబంధించి సుమారు 4వేల దరఖాస్తులు అందాయి. వీటితో పాటు ఆయా మండలాల రైతులకు సంబంధించిన రైతుల డేటా ను పంపగా, జిల్లాలో నిర్ధారణ తొలి రోజు అధికారికంగా ప్రారంభం అయ్యింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో నిర్ధారణ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి వాణి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.

డాక్యుమెంట్‌లను పరిశీలించి ఆ ఫొటోలను మండల నోడల్ అధికారి లాగిన్ ద్వారా రైతుల వివరాలు, ఫొటోను అప్‌లోడ్ చేశారు. ప్రతి రోజు మండల వారీగా సుమారు 20నుంచి 30 ఫొటోలు, వివరాలను అప్‌లోడ్ అవుతున్నట్లు తెలిసింది.

జిల్లాలో రుణమాఫీ పరిస్థితి ...

జిల్లాలో రైతు రుణమాఫీకి సంబంధించి మూడు విడతలు కలిపి మొత్తం 69,673 మంది రైతులకు గానూ 530 కోట్లు రూపాయల నిధులు సంబంధిత రైతుల ఖాతాల్లో జమై మాఫీ అయ్యింది. రూ.2 లక్షల లోపు రుణం ఉన్న రైతులకు మాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో వివిధ కారణాలతో వందలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రైతులతో పాటు అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆందోళనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొంది. రేషన్‌కార్డు లేని వారి విషయంలో ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఇదిలా ఉంటే రేషన్ కార్డులేని వారికి సంబంధించిన సర్వే చేపడుతున్న ప్రభుత్వం ఇతర సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానటువంటి వారి విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటుందనేది వేచి చూడాల్సిందే.

సర్వే ప్రారంభం అయ్యింది.: వాణి, జిల్లా వ్యవసాయ అధికారిణి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రుణమాఫీకి అనర్హత కలిగిన రైతుల వివరాలను బట్టి కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే ప్రారంభం అయ్యింది. జిల్లాలోని మండలాల్లో నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ బుధవారం నుంచి మొదలై కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచే కుటుంబ సభ్యులకు సంబంధించిన డేటా అందింది. ఆ డేటా ఆధారంగానే వ్యవసాయ శాఖ అధికారులు వారి ఇంటివద్దకే వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. నమోదు చేయబడిన రైతుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తాము.



రైతు వివరాలను పరిశీలించి, సెల్ఫీద్వారా ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్న అధికారులు

ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కొండగట్టులో పబ్లిక్ టాయిలెట్స్‌కు భూమిపూజ



తట్టలో మట్టి మోస్తున్న ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ఆగస్టు 28: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి, స్వామి వారి సన్నిధిలో భక్తులకు కనీస సౌకర్యాల కల్పనలో దాతలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో భక్తుల సౌకర్యార్థం అమెరికాలోని టెక్సాస్‌లో ఉంటున్న డాక్టర్ అనూజ యన్ రాయ్-సంజయ్ రాయ్ దంపతులు రూ.10లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి ముందుకు రాగ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రాంచంద్రాపూర్‌కు చెందిన సుప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పనులను బుధవారం ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనూజ రాయ్ తండ్రి మధుసూధన్, ఆడబిడ్డ విద్యతో పాటు సేవా సమితి నిర్వహకులను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పరిధిలో మరిన్ని వసతులకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో రామకృష్ణరావు, ఏఈవో అంజయ్య వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు

బీజేపీ బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సంగరావు

కోరుట్ల, ఆగస్టు 28 : బీజేపీ బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయంతోనే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ దక్కిందని కాంగ్రెస్ నియజవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆరోపించారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి నర్సింగరావు విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూశారని కాని పార్లమెంట్ వచ్చే సరికి బీఆర్ఎస్ బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు. బీజేపీ బీఆర్ఎస్ దాసోహం అయిందని కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలో బీజేపీ నేతలకు ఆపద మొక్కులు మొక్కారన్నారు. కేంద్ర మంత్రులతో మంతనాలు జరుపుతూ కవిత బెయిల్ తెచ్చు కున్నారని ఆరోపించారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కు రాజకీ యాలు ప్రజలకు అర్థం అయ్యాయని బీజేపీలో బీఆర్ఎస్ వీలీనం మిగిలుందన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పరామర్శ

పెగడపల్లి, ఆగస్టు 28 : మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఎంపీటీసీ భర్త కడారి తిరుపతిని బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఇంటికి వచ్చిన తిరుపతిని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి వేర్వేరుగా వచ్చి పరామర్శించారు.

హైడ్రా మాదిరి చట్టం అమలు చేయండి

మత్స్య పారిశ్రామిక సంఘ అధ్యక్షుడు అంజయ్య

జగిత్యాల అర్బన్, ఆగస్టు 28: హైదరాబాద్ నగరంలో విజయవంతంగా అమలు చేస్తున్న హైడ్రా చట్టం జిల్లాలో అమలు చేయాలని కోరుతూ జగిత్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడు గుమ్ముల అంజయ్య కలెక్టర్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. జిల్లాలో అనేక చెరువులు, కుంటలు ఎఫ్‌టీఎల్ లెవల్స్, బఫర్‌జోన్‌లు యధేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయని దీని వల్ల చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తగ్గిపోయి చేపల పెంపకం సమృద్ధిగా జరగక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జగిత్యాల పట్టణంలోని కండ్లపల్లి, చింతకుంట చెరువు, లింగం చెరువు, కర్జం కుంటతో పాటు ఇతర చెరువులు కుంటల్లో శిఖం భూమలు ఆక్రమించి వివిధ రకాల నిర్మాణాలు చేపట్టారన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో నిర్మించుట వల్ల చెరువులు కుదించబడి వ్యవసాయం, చేపల పెంపకంపై ఆధారపడిన కుటుం బాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, కుటుంబ పోషణ భారం అవుతుందన్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, ఆగస్టు 28: జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 30న ఉదయం 10.30ని.ల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆదర్శ నెక్స్‌లో రెసిడెంట్ రిలేషన్‌షిప్ మేనేజర్ ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని డిగ్రీ, ఆపైన అర్హత ఉన్నవారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులు జగిత్యాల, కోరుట్ల కరీంనగర్‌లో పనిచేయాల్సి ఉంటుందని, వేతనం నెలకు రూ.15వేలతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడునని తెలిపారు. నిరుద్యోగ యువకులు 30న జరిగే జాబ్‌మేళాకు హాజరవ్వాలని సత్తెమ్మ తెలిపారు.

లోకమాత పోచమ్మ ఆలయంలో డీఎస్పీ పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న డీఎస్పీ

జగిత్యాలరూరల్, ఆగస్టు 28 : పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మతల్లి దేవాలయంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీలోకమాత ఆలయ వార్షికోత్సవ వేడుకల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేంధర్, నాగమల్లమనోహర్, రాజగోపాల్‌చారి, రాఘవచారి, అయిలా చంద్రప్రకాశ్, తుమమ్మపల్లి సుగుణాకర్, కోయ్యడ సత్యనారాయణ, హరికృష్ణ, సత్యజిత్, ప్రవీణ్, అరుణ్, ఆలయపూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి

పెగడపల్లి, ఆగస్టు 28 : పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గౌతంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెగడపల్లి, మ్యాక వెంకయ్యపల్లి, నార్సింహునిపేట గ్రామాలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులు, తాగు నీటి పథకాలతో పాటు ఓటరు జాబితా వార్డు వైస్ మెర్జింగ్ పనులను పరిశీలించారు. ఓటరు జాబితా మెర్జింగ్ పకడ్బందీగా నిర్వహించాలని బీఎల్‌వోలకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య పనులు నిత్యం జరగాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

గొల్లపల్లి : మరణించిన ఓటర్లను, డూప్లికేట్ ఓటర్లను గుర్తిం చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఆడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి బీఎల్‌వోలను ఆదేశించారు. బుధవారం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అక్టోబర్ నెల నాటికి 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లకు ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేయాలని, నూతనంగా వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో రాంరెడ్డి, ఆర్ఐ జీవన్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



పెగడపల్లిలో అధికారులకు సూచనలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్

రైతుల ప్రయోజనాల కోసమే మార్కెట్ కమిటీలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు
- మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

కోరుట్ల రూరల్, ఆగస్టు 28 : రైతుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీ పాలక వర్గాలను ప్రకటిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యుల పదవి బాధ్యత కార్యక్రమానికి బుధవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్‌లతో కలిసి డైరెక్టర్లు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం పలు పథకాలను రూపొందించి అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతను సరైన పద్ధతిలో నిర్వహించి యువ రైతులను ఆదర్శంగా నిలుస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ సింగిల్ విండో చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీరాముల అమరేందర్, అబ్దుల్ వాజీద్, దోడ బాపురెడ్డి, పల్లేపు రాజు, అల్లాడి శ్రీను, బోల్లే నర్సయ్య, పడాల కవిత-లచ్చయ్య, జక్కుల రాజన్న, ఏనుగ బల్వంత్ రెడ్డి, లక్ష్మణ్ నాయకులు కొంత రాజం, తిరుమల గంగాధర్, అన్నం అనిల్ కుమార్, రాజిరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.



చైర్మన్, పాలకవర్గ సభ్యులతో జువ్వాడి కృష్ణారావు

బాధ్యతలు స్వీకరించిన బొరిగం రాజు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొరిగం రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా అలాలా వెంకటిరెడ్డి, మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులుగా చిట్యాల భూమరెడ్డి, దామెర శ్రీనివాస్, తిప్పిరి అశోక్, రాగుల గణేష్, భూక్య రాజేందర్, భూష రాజేశ్వర్, బాధనకుర్తి భూమన్న, బొల్లవెన శంకర్, గూడ నవ్య, గుమ్మల రమేష్, ఉట్నూరి ప్రదీప్ కుమార్‌లను సభ్యులుగా బాధ్యతలు స్వీకరిం చారు. వ్యవసాయ మార్కెట్ కమిటి సెక్రటరీ చైర్మన్ రాజుకు బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ రాజును పలువురు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంతి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న బొరిగం రాజు

రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం కృషి

మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

సారంగాపూర్, ఆగస్టు, 28 : ఒలంపిక్స్ లక్ష్యంగా ప్రపంచ స్థాయిలో రాష్ట్రం గుర్తింపు ఉండేల రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టరు సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటమే గెలుపు నాంది అవుతుందని గెలుపు ఓటములు క్రీడల్లో సహజమని క్రీడ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు.

రాష్ట్ర ప్ర భుత్వం క్రీడ, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. ఎన్నడు లేని విధంగా పాఠ శాలలో స్కావెంజర్‌లను నియమించారన్నారు. ప్రభుత్వంతో పాటు పూర్వ విద్యార్థులు, దాతలు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన యూత్ నాయకులు కొత్తూరి సంతోష్ ప్రమాదవశత్తూ గాయపడగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో లచ్చాలు. నాయకులు రాజేందర్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి సుధాకర్‌రావు, సురేందర్, తోడేటి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?

అందిస్తుంది సులువైన మార్గం
పదవీ విరమణ ప్రకటనలకు
25%
రాయితీ కల్పిస్తుంది

అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...

ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము

కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238
జగిత్యాల సెల్: 99854 11262, మెట్‌పల్లి సెల్: 70131 42966,
వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

TO-LET

★ Commercial Space alongwith Office Partition 1250 Sft. 3rd Floor, Rathnam Arcade, Near Old DIG Building, Jyothinagar, Karimnagar. Cell: 90001 08114, 98492 42807

AJK-197429

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

కేశవపట్నం బస్టాండ్‌లో
ప్రయాణికురాలి పర్స్ చోరీ
దొంగకు దేహశుద్ధి చేసిన స్థానికులు

శంకరపట్నం, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం ఓ మహిళ పర్సు దొంగలించిన వ్యక్తిని వెంటాడి పట్టుకొని బాధిత మహిళ, స్థానికులు దేహశుద్ధి చేశారు. వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామానికి చెందిన ఓ ప్రయాణికురాలు బస్ కొరకు బస్టాండ్‌లో వేచిచూస్తున్న సమయంలో ఓ వ్యక్తి పర్సు, ఫోన్‌ను దొంగలించాడు. అప్రమత్తమైన మహిళ దొంగను పట్టుకొని దేహశుద్ధి చేయగా గమనించిన స్థానికులు చోరీ చేసిన వ్యక్తిని పోలీసులకు అప్పగించే ప్రయత్నం చేయగా అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

సెప్టెంబరు 1న ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్
ఖోఖో జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్ , ఆగస్టు 28: కరీంనగర్ జిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. మానకొండూరు మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాల బాలికల విభాగాలలో ఉదయం 9 గంటల నుంచి ఈ ఎంపిక పోటీలను నిర్వహించనున్నామని జిల్లా కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్‌రావు తెలిపారు.

పోటీలలో పాల్గొనుటకు ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్ పుట్టినతేదీ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. క్రీడాకారుల ఇండెక్స్ బాల బాలికలకు ఎత్తు సెంటీమీటర్లలో, బరువు కిలోల్లో, వయస్సు సంవత్సరాలలో మొత్తం 215 పాయింట్లు దాటకుండా ఉండాలి. వయస్సు 3-10-2010 తేదీ తర్వాత జన్మించిన వారు. 14 వత్సరాలలోపు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటీ క్రీడాకారులను సెప్టెంబర్ 13,14,15 తేదీలలో ఖమ్మంలో జరగనున్న 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపిక చేయనున్నామని ఆయన తెలిపారు.

గడ్డి మందు కొట్టిన మేత తిని మేకలు మృతి

వేములవాడ రూరల్, అగస్టు 28: మండలంలోని బాలరాజుపల్లిలో గడ్డి మందు కొట్టిన మేత తిని మేకలు బుధవారం మృతి చెందాయి. స్థానికుల కథనం ప్రకారం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన పోచనేని ప్రమీల, సత్తయ్య రోజూ మాదిరిగానే బుధవారం ఉదయం తమ మేకలను మేతకు తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఓ రైతు పొలం వద్దకు చేరుకున్న మేకలు గడ్డి మందు కొట్టిన మేతను తినడంతో ఎనిమిది మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మేకలు మృతి చెందడంతో యజమానులు బోరున విలపించారు. తమకు 1,50,000 రూపాయల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

నకిలీ అల్లోపతి వైద్యశాలల్లో
అధికారుల తనిఖీలు



పెద్దపల్లిలో తనిఖీలు చేస్తున్న అధికారులు

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 28: పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు సుల్తానాబాద్‌లోని పలు నకిలీ అల్లోపతి వైద్యశాలల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ వైద్య మండలి ఛైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో టీజీఎంసీ తనిఖీ బృందం పెద్దపల్లి, సుల్తానాబాద్‌లలో నకిలీ అల్లోపతి వైద్యుల సెంటర్లపై బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లిలోని లోటస్ హాస్పిటల్, పురుషోత్తం, ఇమ్రాన్ బోన్ సెట్టింగ్స్ సెంటర్, వైఎస్ అజీజ్ క్లినిక్, సుల్తానాబాద్‌లోని నీలకంటేశ్వర్ మెడికల్ షాప్ మల్లేశం, మణికంఠ క్లీనిక్ చిన్న రమేష్ పేరుతో అర్హత లేకుండా పలు సెంటర్లు ఓపెన్‌చేసి వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చిందని తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. ఈ తనిఖీల గురించి సమాచారం తెలుసుకుని నకిలీ వైద్యులు తమ క్లీనిక్‌లు, ల్యాబ్స్, పర్మిషన్‌లేని మెడికల్ షాపులను మూసి వేశారని పేర్కొన్నారు. అర్హత లేనివారు వైద్యులుగా చెలామణి అవుతూ యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్టు గుర్తించి తగిన ఆధారాలు సేకరించామని తెలిపారు. ఎన్ఎంసీ చట్టం ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెచ్ఆర్‌డీఏ సెక్రటరీలు డాక్టర్ శరణ్‌సాయి, సందీప్, భరత్ పాల్గొన్నారు.

● **అధికారులు వెళ్లిన తర్వాత..**


అల్లోపతి పేరిట అనుమతులు, అర్హతలు లేకున్నా వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులపై చర్యలు తీసుకుంటామని, క్లినిక్‌లు సీజ్ చేశామని ఓ వైపు అధికారులు ప్రకటించగా, వారు వెళ్లిన అనంతరం పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న చిన్నరమేష్‌తో పాటు పలు క్లినిక్‌లు తెరిచి యథావిధిగా వైద్యం చేస్తూ కనిపించడం కొసమెరుపు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి/ఇంద్ర 11.30,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
దేవి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
సాయిరాం - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.30,6.15,9.30

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
7.45,11.15,2.30,6.00,9.30
సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00,9.30
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.45am
శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00

నవ్వుల పండుగ... నేడే చూడండి
విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
GEETHA FILM DISTRIBUTERS

నేడే బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
GANESH BHARI - 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



SAB CREATIONS THRO PRK FILMS 9154578901 / 8919077130

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00am
SHIVA SAI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.45pm
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00pm
జెపి సినిమాస్ - చందానగర్ 4.15pm
DEEPA ARTS 9133164555



నిర్మాణం పూర్తయినా..నిరుపయోగమే

ప్రారంభం కాని ఆసుపత్రి భవనం

మల్యాల, ఆగస్టు 28: మల్యాల ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనం నిరుపయోగంగా మారింది. అయిదేళ్ల క్రితం రూ.1.31కోట్లతో చేపట్టిన ఈ భవన నిర్మాణ పనులు పూర్తికావడంతో గత శాసనసభ ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. 2018లో ప్రారంభమైన పనులు ఏడాది క్రితం పూర్తయ్యాయి. ఈ ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుండగా సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్య సిబ్బందితో నిర్వహించే సమావేశాలను చెట్ల కింద నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నూతన భవనంతో రోగులకు ఇక్కట్లు తొలిగిపోయే అవకాశం ఉండగా దాన్ని తెరవడం లేదు. ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని పలువురు పేర్కొంటున్నారు

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	5,440	3,822	80.5	53.620
ఎల్లంపల్లి	2,892	9,902	20.175	17.220
మిడ్ మానేరు	10,500	21,000	27.54	17.48
ఎల్ఎండీ	14.802	232	24.034	9.517

రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి



కేడీసీసీ బ్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది

- ఉమ్మడి జిల్లాలో 59 వేల రైతులకు రూ. 444 కోట్లు రుణమాఫీ చేశాం
- యువతకు విదేశీ విద్యా రుణాలు ఇచ్చేందుకు కేంద్రంతో మాట్లాడతాం
- బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ టౌన్, ఆగస్టు 28: రాజకీయ పార్టీలకు అతీతంగా రాజకీయాలకు ఎలాంటి తావు లేకుండా సహకార సంఘాల్లో రైతుల హితం కోసమే మనమందరం పని చేయాలని బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 300 మెట్రిక్ టన్నుల గోదాం, ప్యాక్స్ ఆన్‌లైన్ సర్వీస్ డిజిటల్ సేవా కామన్ సర్వీస్ సెంటర్, ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ నూతన భవనాన్ని, ఏటీఎం సెంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతు రుణమాఫీ కాకపోతే సహకార వ్యవస్థ ద్వారా ప్రభుత్వంతో సమ న్వయం చేసి రుణమాఫీ ఇప్పించాలని సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 59 వేల మంది రైతులకు రూ. 444 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేశారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచి పోయారన్నారు. సహకార సంఘాలకు విదేశీ విద్య లోన్‌లు ఇచ్చే అర్హత లేదని అంటున్నట్లు తెలిసిందని, సహకార సంఘాల రైతుల పిల్లలు విదేశాల్లో చదువుకు నేందుకు లోన్‌లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని అన్నారు. గతంలో మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని, ఇప్పుడు మహిళలకు రుణాలు ఇస్తున్నామన్నారు. మహిళలకు వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవటానికి సహకరిస్తున్నామన్నారు. వేములవాడ లాంటి ప్రాంతాల్లో సహకార సంఘాలు రూ. 150 కోట్ల వ్యాపారం చేస్తున్నారని, రూ. 35 కోట్ల డిపాజిట్‌లు చేయడం అభినందనీయమని అన్నారు.

వైఎస్సార్‌తోనే సహకార సంఘాలకు నూతన వైభవం
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలోనే సహకార సంఘాలకు నూతన వైభవం వచ్చిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేడీసీసీ బ్యాంకు నూతన భవనం ప్రారంభానికి పొన్నం ప్రభాకర్‌తో కలిసి హాజరైన ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకులు అన్ని వర్గాల వారికి వ్యక్తిగత రుణాలతో పాటు ఇతర దేశాల్లో చదువుకుంటున్న వారికి రుణాలు ఇచ్చే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. బ్యాంకు చైర్మన్‌లు అంకిత భావంతో పని చేయడం వల్లే సహకార బ్యాంకులు ఈ స్థాయిలో నిలుస్తున్నాయని అన్నారు. వాణిజ్య బ్యాంకులతో దీటుగా పోటీపడి సహకార బ్యాంకులు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, వైస్‌చైర్మన్ పింగలి రమేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్లు ఏనుగు తిరుపతిరెడ్డి, కిషన్‌రావు, స్వామి రెడ్డి, అల్వాల కోటి, మేనేజర్ గుంటి సాయికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, సీఈవో మిట్ల లక్ష్మణ్ కౌన్సిలర్లు, సంఘం చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

- ఏటా 50లక్షల అదనపు భారం!
- ఏజెన్సీల కైవసానికి పోటాపోటీ
- ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు
- టెండర్ ద్వారానే నియామకాలకు కమిషనర్ ఆదేశాలు

అంజన్నకు 'ఏజెన్సీ'ల గుదిబండ



మల్యాల, ఆగస్టు 28: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానానికి ఔట్‌సోర్సింగ్ నియామకాల ఏజెన్సీలు గుదిబండగా మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీలతో దేవస్థానానికి అదనంగా పెద్ద మొత్తంలో భారం పడే అవకాశం ఉండడమే ఇందుకు కారణం. ఇటీవల ఏజెన్సీల కోసం అనేక మంది పోటా పోటీగా ప్రయత్నాలు చేపట్టడం చర్చనీయంశంగా మారింది. కొందరు ప్రజాప్రతినిధుల అండతో ఏజెన్సీలను కైవసం చేసుకోవడానికి కొన్ని నెలలుగా ప్రయత్నాలు చేస్తుండడంతో కొండగట్టులో ఔట్‌సోర్సింగ్‌లో నియామకాలపై అనేక మంది ఆశలు పెంచుకుంటున్నారు.

గతంలో టెండర్ ప్రక్రియ ద్వారా సిబ్బందిని నియమించుకోగా ఇప్పుడు ఏజెన్సీలతో నియమించడం, దేవస్థానం పరిధిలో ఏజెన్సీ దక్కించుకోవడానికి ప్రజాప్రతి నిధుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తూ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఏజెన్సీలతో గతంలో కన్న ఇప్పుడు లక్షల్లో అదనంగా దేవస్థానానికి భారం పడుతుందని పలువురు హిందూ సంస్థల ప్రతినిధులు అంటున్నారు. కొండపైన సెక్యూరిటీ సిబ్బందిని గతేడాది క్రితం వరకు టెండర్ ద్వారా నియమించుకునే వారు. ఇప్పటి ఏజెన్సీ ఖరారు కాకముందు ఒక్కో సిబ్బందికి దేవస్థానం తరపున రూ.6 వేల చొప్పున వేతనాలు అందించగా ప్రస్తుతం ఏజెన్సీ ద్వారా నియమించిన సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చెల్లిస్తున్నట్లు దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు.

గతంలో ఏజెన్సీకి ముందు 11మంది విధులు నిర్వహించగా ఇప్పుడు అదనంగా 9 మందిని మొత్తం 20 మందిని ఏజెన్సీ ద్వారా నియమించారు. దాంతో గతంలో కన్నా ఇప్పుడు దేవస్థానానికి పెద్ద మొత్తంలో భారం పడుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ అదనపు భారానికి ఇది ఉదాహరణగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే గత జూన్ నెలతో ముగిసిన మరో ఏజెన్సీ స్థానంలో కొత్త ఏజెన్సీ కోసం కొందరు పోటీలు పడుతున్నట్లు తెలుస్తోంది. కనీస వేతనాలతో రోజు వారి భత్యంతో నియమించుకునే సిబ్బందిని ఏజెన్సీ ద్వారా నియమించుకోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల వరకు కొనసాగిన సిబ్బంది తమ విధులు కాకుండా ఆలయంతో విధుల కోసం రాజకీయ నాయకులతో సిఫారసులు చేయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తాము చేయాల్సిన నిర్దేశిత విధులు పక్కన పెట్టేశారని పలువురు విమర్శిస్తున్నారు. రెండు నెలలుగా ఏజెన్సీ సిబ్బంది లేకపోయినా ఎలాంటి ఇబ్బందులు లేవని అలాంటప్పుడు ఏజెన్సీ ద్వారా వచ్చే సిబ్బంది నియామకాలు అంతగా అవసరం ఉండదనే అభిప్రాయాలను ఆలయ వర్గాలతో పాటు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

● టెండర్ ద్వారానే నియామకాలు

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన కొందరు ఏజెన్సీ దక్కించుకోవడం, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రావడం పాత ఏజెన్సీ గడువు ముగియడంతో అధికార పార్టీ నేతలు ఏజెన్సీ కోసం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అనేక మంది ఏజెన్సీల కోసం తమ చుట్టూ తిరుగుతుండడంతో ప్రజాప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారు. అయితే ఇటీవల దేవాదాయ కమిషనర్ ఏజెన్సీ కాకుండా టెండర్ ద్వారా నియామకాలు చేపట్టాలనే ఆదేశాలు ఇవ్వడంతో ఇక ఏజెన్సీ ఉండదని తమ ప్రయత్నాలకు గడి పడుతుందని తెలియడంతో కొందరు ఏజెన్సీ కోసమేప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నట్లు తెలుస్తుంది.

కమిషనర్ నిర్ణయం మేరకే
రామకృష్ణరావు, ఈవో



టెండర్ ద్వారా సిబ్బందిని నియమించాలని తమకు దేవాదాయ కమిషనర్ నుంచి ఆదేశాలు వచ్చాయి. ప్రస్తుతం అయితే పల ఆల యాల్లో చేపట్టిన నియామకాలను పరిశీలిస్తున్నాం. తదుపరి కమిషనర్ నిర్ణయం, ఉత్వర్వులు మేరకు తగు చర్యలు తీసుకుంటాం. గతంలో టెండర్ ద్వారా సిబ్బందికి వేతనాలు తక్కువే కాగ ఏజెన్సీలతో ప్రభుత్వం నిర్ధేశించిన కనీస వేతనాలు అందించాల్సి ఉంటుంది.

టెండర్ ద్వారానే నియామకాలు చేపట్టాలి
యాగండ్ల లక్ష్మీనారాయణ, విశ్వహిందూ పరిషత్



అవుట్ సోర్సింగ్‌తో రాజకీయ నాయకులు తమ అనుచరులను నియమించు కోవడం, పైగా దేవస్థానంకు ఏజెన్సీలతో ఏటా అరకోటికి పైగా భారం వాటిల్లుతుంది. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఈ నియమాకాలతో దేవస్థానం నిధులను ఖర్చు చేయడం సరి కాదు. భక్తులకు సౌక ర్యాల కల్పనతో పాటు సిబ్బందిని నియమించుకోవాలి. మిగితా దేవాలయాల్లో మాదిరిగా ఇక్కడ టెండర్ పద్దతిలోనే నియమాకాలను చేపట్టాలి.

నార్కొటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు



నార్కొటిక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ విజయ్‌కుమార్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 28 : మత్తు పదార్థాలను పసిగట్టడంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కొటిక్ డాగ్‌తో కరీంనగర్ రెండో టాణా సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం వదిలిపెట్టారు. నగరంలోని ముకరంపుర, కశ్మీరగగడ్డ, మంకమ్మతోట ప్రాంతాల్లోని అనుమానిత ప్రదేశాలు, పాన్ షాపులు, కిరాణంషాపులు, హోటళ్లలో నార్కొటిక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. చాక్లెట్ రూపంలో కొందరు గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నార్కొటిక్ స్క్వాడ్ పోలీసులతో పాటు రెండో టాణా ఎస్ఐ చీనానాయక్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నాటు తుపాకులు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- కొనుగోలు చేసిన ముగ్గురు అదుపులోకి..
- రెండు నాటు తుపాకులు, సామగ్రి స్వాధీనం
- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 28: నాటుతుపాలకులు తయారుచేస్తున్న వ్యక్తితోపాటు కొనుగోలు చేసిన మరో ముగ్గురి అరెస్ట్ చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం రాత్రి ఆయన వివరాలు వెల్లడించారు. గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామానికి చెందిన రాయలింగు శంకర్ అనే వ్యక్తి నాటు తుపాకులు తయారుచేసి వాటిని అదే గ్రామానికి చెందిన అడవి జంతువులను వేటాడే వారికి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు అతని ఇంటికి వెళ్లి సోదాలు చేయగా నాటుతుపాకీల తయారీకి సంబంధించిన సామగ్రి లభించిందన్నారు. శంకర్ వద్ద రెండు తుపాకీ బ్యారెల్, తుపాకులు తయారు చేయడానికి వాడే రంపం, సుత్తి, కత్తి, ఆకురాయి, డ్రిల్లింగ్ మిషన్, దూగోడ మిషన్, ఎయిర్ బుల్లోజర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా నాటుతుపాకులు కొనుగోలుచేసిన గజసింగవరం గ్రామానికి చెందిన రాయలింగు చంద్రమౌళి, శాతవేణి హరీష్, లోగిడి గంగయ్యలను అదుపులోకి తీసుకొని



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

వారి వద్ద రెండు తుపాకులు, నాలుగు ట్రిగర్ భాగాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామానికి చెందిన రాయలింగు శంకర్(50), రాయలింగు చంద్రమౌళి(40), శత్రవేణి హరీష్(27), లోకిడి గంగయ్య(45)లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. వీరి అరెస్ట్‌నకు చాకచక్యంగా వ్యవహరించిన ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, గంభీరావుపేట ఎస్ఐ రామ్మోహన్, కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించారు. సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



రాజ్ కుమార్ (ఫైల్)

బీర్‌పూర్, ఆగస్టు 28: మండలంలోని కొల్వాయి గ్రామానికి చెందిన బేగె రాజ్‌కుమార్ (26) అనే యువకుడు మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌కుమార్ నాలుగు నెలల క్రితం జగిత్యాల మండలం గుల్లపెటకు చెందిన రాజశ్రీని ప్రేమ వివాహం చేసుకున్నాడు. రాజశ్రీ అత్త బోగె కమల, ఆడపడుచు సమలత వరకట్నం కోసం రాజశ్రీతో పాటు రాజ్‌కుమార్‌ను కొద్ది రోజులుగా వేధిస్తూ వస్తున్నారు. దీంతో మనస్థాపానికి గురై ఈ నెల 26నా ఉదయం రాజ్ కుమార్ గడ్డి మందు తాగాడు. వెంటనే జగిత్యాలలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. రాజశ్రీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన యువకుల అరెస్టు

ఇల్లంతకుంట, ఆగస్టు 28: పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన యువకులను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో ఈ నెల 23న అనుమతి లేకుండా డీజే నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారనే సమాచారం మేరకు ఏఎస్ఐ సతీష్‌కుమార్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని డీజేను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆరెపల్లి గ్రామానికి చెందిన బుర్ర సూర్యగౌడ్, బుర్ర స్వామిచరణ్, సిరికొండ గ్రామానికి చెందిన నీలం మహిపాల్, రేపాక గ్రామానికి చెందిన పోతుగంటి సంజయ్ పోలీసులను నెట్టివేశారు. ఏఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే పెట్టిన కేసన్నపల్లె గ్రామానికి చెందిన చిట్యాల హరీష్‌తో పాటు మిగతా నలుగురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ భూమిలో మట్టి తరలింపు

- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

గంగాధర, ఆగస్టు 28: గంగాధర మండలం గోపాల్‌రావుపల్లిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టితవ్వకాలను గ్రామస్థుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గ్రామ శివారులోని వంటశాల గుట్ట వద్ద గతంలో ఉపాధి హామీలో ఈత,తాటి చెట్లతో పాటు పలు రకాల మొక్కలు నాటారు. ఈ మొక్కలను తొలగించి అక్రమంగా ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామానికి చెందిన వైకుంఠధామంకు ప్రహరీ నిర్మించగా దాన్ని తొలగించి అక్రమంగా మట్టితవ్వకాలను చేస్తూ అమ్ముకుంటున్నారని గ్రామస్థులు ఆరోపించారు.



మట్టి తవ్వకాలను నిలిపివేస్తున్న అధికారులు

గంజాయి విక్రయదారుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ మొగిలి

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 28: వేములవాడ మండలంలోని జయారం గ్రామానికి చెందిన డప్పుల వంశీ (23) అనే గంజాయి విక్రయదారుడిని బుధవారం అరెస్ట్ చేశామని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి తెలిపారు. వంశీ ఇంటర్ వరకు చదువుకొని గంజాయికి అలవాటుపడి హైద్రాబాద్‌లోని సినిమాటోగ్రఫీ కోర్సు చేసే సమయంలో జల్సాలకు పాల్పడ్డాడన్నారు. అనంతరం వేములవాడకు వచ్చి ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడన్నారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే తెలిసిన వ్యక్తుల దగ్గర గంజాయి కొని అందులో కొంత తాగి మిగిలిన గంజాయిని ఎక్కువ ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదించేవాడు. ఈ క్రమంలో ముస్తాబాద్‌లో గంజాయిని విక్రయిస్తుండగా సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి ముస్తాబాద్ వెళ్లారు. ఓ కల్యాణమండపం వద్ద అనుమానస్పదంగా కనిపించిన వంశీ వద్ద తనిఖీ చేయగా 100గ్రాముల గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకుని ఇందుకు ఉపయోగించిన స్కూటీ, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు. అనంతరం వంశీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు.

రెండు బైకులు ఢీ
యువకులకు తీవ్ర గాయాలు

ఎండపల్లి, ఆగస్టు 28: మండలంలోని జగిత్యాల రాజారాంపల్లి ప్రధాన రహదారి ఎండపల్లి వైన్స్ చౌరస్తా వద్ద బుధవారం రెండు బైకులు ఢీ కొట్టడంతో యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఎండపల్లికి చెందిన మంచికట్ల భీమయ్య, గుళ్లకోట గ్రామానికి చెందిన జనగిరి చిన్నయ్యగా వారిని గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన అంబులెన్స్‌లో క్షతగాత్రులను జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

తిమ్మాపూర్, ఆగస్టు28: అక్రమంగా కబేలాలకు ఆవుల తరలింపు కొనసాగుతూనే ఉంది. మంగళవారం తెల్లవారు జామున ఎల్ఎండీ పోలీసులు, ఎస్‌పిఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని రేణికుంట టోల్‌గేట్ వద్ద ఓ లారీలో అక్రమంగా తరలిస్తున్న 48 ఆవులను పట్టుకొని ఎల్ఎండీలోని గోశాలకు తరలించగా అందులో ఊపిరి ఆడక అస్వస్థతకు గురై ఆరు మృతిచెందాయి. ఈ ఘటన మరువకముందే బుధవారం మరికొన్ని ఆవులను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. తిమ్మాపూర్ సిఐ కె. స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం నుంచి హైదారాబాద్ వైపునకు ఆవులను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బుధవారం కంటెయినర్‌లో 24 ఎద్దులు, 4ఆవులు తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆవులను తరలిస్తున్న వాహనం తప్పించుకునే ప్రయత్నంలో సిద్దిపేట జిల్లా గౌరారం పోలీస్‌స్టేషన్ సమీపం వరకు వెళ్లగా, పోలీసులు వారిని వెంబడించి పశువులను తరలిస్తున్న లారీని పట్టుకొని ఎల్ఎండి కాలనీలో గల గోశాలకు తరలించారు. పట్టుకున్న లారీలో 24 ఎద్దులు, 4ఆవులు మొత్తం 28 పశువులు ఉన్నాయి. రెండు రోజులలో మొత్తం 76 పశువులు పట్టుకున్నారు. ఇప్పటి వరకు 10పశువుల వరకు మృతి చెందాయి. పశువులను తరలిస్తున్న ఓనర్ సద్దం, లారీ డ్రైవర్ ఆసిఫ్, లేబర్లు సమీర్, తాహిద్‌లపై ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్వామి తెలిపారు.



మృతి చెందిన ఆవులు

కుటుంబ కలహాలతో దినసరి కూలీ ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 28: మండలంలోని రాచర్లబొప్పాపూర్ గ్రామంలో కుటుంబ కలహాలతో గుంజ గంగాధర్(30) అనే దినసరి కూలీ బుధవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామంలో గుంజ గంగాధర్ కొంత కాలంగా ఓ ఇంటిని అద్దెకు తీసుకుని దినసరి కూలీగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. కూలీ పనులు లభించక మద్యానికి బానిసయ్యాడు. కొంత కాలంగా ఇంటిలో భార్యాభర్తల నడుమ గొడవలు జరుగుతున్నాయి. పనులు చేయకపోతే కుటుంబ పోషణ గడవడం కష్టంగా మారుతోందని భర్త గంగాధర్‌ను భార్య స్వప్న మందలించింది. దాంతో మనస్తాపం చెందిన గంగాధర్ ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కొడుకులు శరత్, వరుణ్‌తేజ ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ రాంబాబు



మేడిపల్లిలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 28 : ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్‌వోలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో అధికారులు, బీఎల్‌వోలు చేపట్టిన ప్రక్రియను ఆయన పరిశీలించారు. గ్రామంలోని బూత్‌లెవల్ అధికారులు, ఇంటింటికీ వెళ్లి చేస్తున్న సర్వేను మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి నేరుగా వెళ్లి పరిశీలించి సేకరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతీ పౌరునికి ఫారం అందజేయాలని, ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తూ అర్హులైన ఓటర్లు కొత్త ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొనేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుంచి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాను వందశాతం పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాయబ్ తహసీల్దార్ రాజుమహ్మద్, ఆర్ఐ ఉమేష్, పంచాయతీ కార్యదర్శి రవళి, అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్‌వోలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో పిఎస్ 33,34లో చేపడుతున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిలోగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌వోలు తప్పనిసరిగా ఓటర్ల వివరాలను, నమోదు ప్రక్రియతో పాటు తప్పుల సవరణలను చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు చేయాలని అదే విధంగా మరణించిన వారి పేర్లను తొలగించాలని అన్నారు. ఆయన వెంట కోరుట్ల ఆర్డీవో ఆనంద కుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ రమేష్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ తప్పులు లేకుండా చేపట్టాలి

మల్లాపూర్ : ఓటరు నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా చేపట్టాలని కోరుట్ల ఆర్డీవో ఆనంద్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో చేపడుతున్న ఇంటింటి సర్వేను తహసీల్దార్ వీర్‌సింగ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో నూతన ఓటర్ల వివరాలను సేకరించి వారు నమోదు చేసుకొనేల చూడాలని, అదే విధంగా మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. నమోదు ప్రక్రియతో పాటు తప్పుల సవరణలను పకడ్బందిగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్ఐ సురేష్, బీఎల్‌వోలు ఉన్నారు.



ముత్యంపేటలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కోరుట్ల ఆర్డీవో

పండ్ల చెట్లతోనే పంచాయతీలకు ఆదాయం



జగ్గసాగర్‌లోని వన సంపదను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో వనిత, అధికారులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 28 : పండ్ల చెట్లను మరింత ఎక్కువగా పెంచితే పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఫ్లయింగ్ స్క్వాడ్ టీండీఎఫ్‌వో వనిత అన్నారు. మండలంలోని వెల్లుల్ల, జగ్గసాగర్, రామలచ్చక్కపేట గ్రామాల్లోని వన సంపదను బుధవారం చెట్లు, కంచె, గేటు, తదితర పనులను ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వనాలలో మొక్కలకు నీరు పట్టడం, కంచె ఏర్పాటు చేయడం తదితర పనులు సం తృప్తిగా ఉన్నాయన్నారు. నేల స్వభావానికి అనుగుణంగా త్వరగా పెరిగి ఫలాలు అం దించే మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఏపీవో తిరుపతిరావు, పంచాయతీ కార్య దర్శులు నారాయణ, ప్రశాంత్, సోని, సిబ్బంది పాల్గొన్నారు.

చైర్మన్‌కు ఘన సన్మానం



చైర్మన్ అంజిరెడ్డిని సన్మానిస్తున్న అయిలాపూర్ గ్రామస్థులు

కోరుట్ల రూరల్, ఆగస్టు 28 : మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికయిన పన్నాల అంజిరెడ్డిని అయిలాపూర్ గ్రామ రైతు సంఘ నాయకులు సన్మానించి అభినందించారు. బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన అంజిరెడ్డిని రైతు నాయకులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పిడుగు రాజిరెడ్డి, రైతు సంఘ నాయకులు లింగారెడ్డి, ఆశోక్, నారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు

వెల్గటూర్, ఆగస్టు 28: రాష్ట్రంలో ఉన్న పది వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి బీఈడీ అర్హత ఉన్న ఎస్‌జీటీలకు కూడా ప్రమోషన్ ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వెల్గటూర్ మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్ ద్వారా డైట్ లెక్చరర్లు, డిప్యూటీ డీఈవో, ఎంఈవో ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 317పై ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉప సంఘంకు వచ్చిన అన్ని రకాల అప్పీళ్లను సత్వరమే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, ధర్మపురి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటేశ్వర స్వామికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పూజలు



లక్ష్మీ ప్రసాద్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

వెల్గటూర్, ఆగస్టు 28: కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీప్రసాద్ బుధవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంజీవ్‌శర్మ, అన్వేష్ శర్మలు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అర్చనలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు లక్ష్మీప్రసాద్‌ను శాలువా కప్పి సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ శాతవాహనుల తొలి రాజధానిగా ప్రసిద్ధికెక్కిన కోటిలింగాలను సందర్శించడం, కోటేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 28: సీఎం సహాయనిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన 26 మంది లబ్దిదారులకు సుమారు 6లక్షల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సెప్టెంబర్ నెలలో మరోసారి 10 రోజుల పాటు రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజలకు హెల్త్ కార్డుల సర్వే, ఆరోగ్యశ్రీ సీఎం సహాయనిధికి ఆరోగ్యకార్డులు ప్రామాణికం అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పంబాల రాము, బొడ్ల జగదీష్, గుర్రం రాము, నాయకులు అడువాల లక్ష్మణ్, ఆరుముల్ల పవన్, శరత్‌రావు, అబ్దుల్ అజీజ్ తో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

●జగిత్యాల అర్బన్ మోతె గ్రామానికి చెందిన అయిల్నేని భూమారావు, పట్టణంలోని 15వ వార్డుకు చెందిన తోట గంగవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు, కార్యర్తలున్నారు.

కళాశాలకు మంచి పేరు తేవాలి

కొడిమ్యాల, ఆగస్టు 28 : విద్యార్థులు ఉన్నతంగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె. వేణు అన్నారు. ప్రభుత్వ కళాశాలలోని సౌకర్యాలను, విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం కళాశాలకు హాజరు కాని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇళ్లకు అధ్యాపకులతో వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం కలిపిస్తున్న సౌకర్యాలపై, నాణ్యమైన విద్యపై అవగాహన కలిపించారు. అధ్యాపకుల డా.. తిరుపతి, సుమన్ ఉన్నారు.

రైతులు స్వీయ ధ్రువీకరణతో దరఖాస్తులు అందించాలి

●**జిల్లా వ్యవసాయ అధికారి వాణి**

మల్యాల, ఆగస్టు 28: పంట రుణమాఫీ అయి రేషన్‌కార్డులేని రైతులు స్వీయ ధృవీకరణతో దరఖాస్తులు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి కోరారు. మండలంలోని రామన్నపేటలో బుధవారం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ కుటుంబ నిర్ధారణ కోసం స్వీయ ధృవీకరణతో అందించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని అన్నారు. దరఖాస్తులో ఇచ్చిన వివరాలను పరిగణలోకి తీసుకుంటామని, రుణమాఫీ కోసం కుటుంబ వివరాలు తప్పుగా ఇస్తే రుణమాఫీని మళ్లీ వెనక్కి తీసుకుంటామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కె.చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు. అనంతరం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలించి తప్పులు లేకుండా చూడాలని డీఏవో సూచించారు.

ఘనంగా ఉట్ల పండగ

ధర్మపురి, ఆగస్టు 28: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో బుధవారం ఉట్ల పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి సేవలను ఊరేగించి విశ్రాంత మండపంలో పూజ కార్యక్రమాలు జరిపారు. అనంతరం ఉట్టి కొట్టారు. ఈవో సంకటాల శ్రీనివాస్ వేదపండితులు రమేష్‌శర్మ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివా సాచార్యులు, రమణయ్య డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు

రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

వేములవాడ కల్చరల్, ఆగస్టు 28: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు భక్తుడు ఐదు లక్షల రూపాయల విరాళం అందజేశాడు. హన్మకొండ జిల్లా నర్సక్కపల్లి గ్రామానికి చెందిన ఈగ రమేష్ అనే భక్తుడు బుధవారం రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో వినోద్‌రెడ్డికి ఐదు లక్షల రూపాయల విలువపై చెక్కును అందజేశారు.

ప్రభుత్వ అనుమతితోనే ఇసుక తరలించాలి



సమావేశం నిర్వహిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 28 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌లో నమోదు చేసుకున్న ట్రాక్టర్లతో అనుమతి తీసుకున్న తరువాత ఇసుక రవాణ చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమంగా ఇసుక రవాణ జరగకుండా సమావేశం నిర్వహించామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌లో ట్రాక్టర్‌ను రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. ఇసుక రవాణ చేయడానికి కమర్షియల్ ట్రాక్టర్లకు మాత్రమే ఉపయోగించాలని రవాణ చేస్తున్న ట్రాక్టర్‌కు ప్రభుత్వ అనుమతి పొందిన వే బిల్స్‌తో పాటు రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్రమంగా ఇసుకను రవాణ చేసిన దానికి మొదటి సారిగా ట్రాక్టర్‌కు రూ. 25వేలు, లారి, టిప్పర్‌కు లక్ష రూపాయల జరిమానా విధించడంతో పుటా రెండవ సారి చేస్తే కేసు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో వాగులు ఉండి ఇసుక సదుపాయం ఉన్న చోట నుంచి ఇంటి నిర్మాణం కోసం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శుల అనుమతితో తీసుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న వారిలో ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, డీటీ రాజుమహ్మద్, ఎస్సై- 2 రాజు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

బ్యాంక్ లింకేజీ రుణాల్లో కథలాపూర్ టాప్

● **జాతీయ జీవనోపాధుల డాటా ఎంట్రీలో ముందంజ**

కథలాపూర్, ఆగస్టు 28 : మహిళల్లో పొదుపును పెంచి ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బ్యాంక్ లింకేజీతో రుణాలు అందిస్తుంది. మహిళలకు ఇష్టమైన యూనిట్లు స్థాపించుకుని ఆదాయ మార్గాలను పెంపొందించుకునేందుకు సెర్ప్ అధికార యంత్రాంగం ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో కథలాపూర్ మండలం జిల్లాలోనే బ్యాంక్ లింకేజీ రుణాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. 693 మహిళా సంఘాలకుగాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి రు. 41.74 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ధయించుకోగా ఇప్పటికే రు. 18.58 కోట్ల రుణాలు అందించి 44 శాతంతో జిల్లా స్థాయిలోనే ముందు వరుసలో నిలిచింది. ఎంటర్‌ప్రైజెస్ స్కీం కింద గతంలో ఇచ్చిన యూనిట్లను విస్తరించుకోవడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేయడానికి 502 యూనిట్లను గ్రౌండింగ్ చేసి జిల్లాలో 31 శాతం పూర్తి చేసి మొదటి వరుసలో నిలిచారు. అదే విధంగా 905 మహిళా సంఘాల పూర్తి సమాచారంతో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న లోకోస్ యాప్‌లో డేటా ఎంట్రీ చేసి 94 శాతంతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించింది. అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సహకారంతో ముందు వరుసలో నిలుస్తున్నామని సెర్ప్ ఏపీఎం నరహరి తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తోడ్పాటు

ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్, ఆగస్టు 28 : ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని బీట్‌బజార్ లో పల్లెరుచులు పికిల్స్ ప్రొడక్ట్ షాపును బుధవారం ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి చిన్న, చిన్న పారిశ్రామి కవేత్తలు, రైతులు ముందుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ నాయ కులు దుర్గన్న, రవి, రజనీకాంత్ పాల్గొన్నారు.

రేపటి నుంచి లోకమాత పోచమ్మతల్లి వార్షికోత్సవాలు



సిద్ధమైన లోకమాత పోచమ్మతల్లి అమ్మవారు

జగిత్యాలరూరల్, ఆగస్టు 28 : జిల్లా కేంద్రంలోని పురాణిపేటలో వెలిసిన లోకమాత పోచమ్మతల్లి 62 వార్షికోత్సఉత్సవాలు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 2 వరకు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. కొలిచినవారికి కొంగుబంగారమై భక్తులను ఆరాధిస్తోంది. వార్షికోత్స వాల్లో పాల్గొనడానికి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని అంగరంగ వైభంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఉత్సవాల నిర్వహణ..

ప్రతి సంవత్సరం పొలాల అమావాస్యకు 3 రోజుల ముందు నుంచి ఈ పోచమ్మతల్లి ఉత్సవాలను నిర్వహిస్తారు. మొదటి రోజు నుంచి నిరంతర భజన కార్యక్రమాలు, అమ్మవారి విశేషార్చనలు, భోగ ములు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి దూప దీప నైవేద్యాలతో అమ్మవారిని పూజిస్తారు. చివరి రోజున పొలాల అమావాస్య నాడు గోపాలకాలువలు నిర్వహించి, చిన్ని కృష్ణుని వేషధారణతో ఉట్టిని కొట్టే కార్యక్రమాన్ని చేపడుతారు. ఆ తదుపరి వచ్చే ఆదివారం అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు. ఉత్సవాలకు భక్తులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయకమిటీ అధ్యక్షుడు గాజుల రాజేంధర్, పూజారి అం గడి మఠం చరణ్‌కుమార్, ఆలయకమిటీ ఉపాధ్యక్షుడు నాగమల్ల మనోహర్, ప్రధానకార్యదర్శి డా. రాజగోపాలచారి, కోశాధికారి రేపల్లె హరికృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు సంగుసి విద్యాసాగర్, లింగ శ్రీనివాస్, జగనాధం గంగాధర్, ముల్తాం మల్లికార్జున్, అయిలా చంద్రప్రకాశ్, గాజోజి రామచారి, గంగాధర్, తుమ్మనపల్లి సుగుణాకర్ లు కోరారు.

రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 28 : రైతు రుణమాఫీ పథకంలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను నేటి నుంచి గ్రామాల్లో చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రుణమాఫీకి అర్హత కలిగిన రైతుల వివరాలు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన డేటాను సేకరించనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే నేటి నుంచి గ్రామాల వారిగా చేస్తామన్నారు. రైతులు కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్‌కార్డులు, ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపుతూ సర్వేకు సహకరించాలని కోరారు. నమోదు చేయబడిన రైతుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

పశుగ్రాస విత్తనాలు పంపిణీ

జగిత్యాలరూరల్, ఆగస్టు 28 : జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస పశువైద్య ఉపకేంద్రంలో బుధవారం వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి పూర్ణచందర్ సబ్సిడా పశుగ్రాస విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపశువులకు సంబంధించిన పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల రైతులు విత్తనాలను పొందడానికి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడొద్దు

బుగ్గారం, ఆగస్టు 28: రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని విద్యుత్‌శాఖ ఏడీఈ సింధూర్‌శర్మ, ఏఈ బండారి అశోక్‌లు సూచించారు. బుధవారం బుగ్గారంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పొలాల్లో కరెంట్ స్టార్టర్‌కు ఇనుప డబ్బాలు కాకుండా ఫైబర్ డబ్బాలు వాడాలని, స్టార్టర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు.

కృష్ణాష్టమి వేడుకలు

బుగ్గారం, ఆగస్టు 28: మండలంలోని గోపులాపూర్ గ్రామంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ఉట్ల స్తంభం వరకు శోభాయాత్ర నిర్వహించి ఉట్టి కొట్టే వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ పరిధిలోకి సీతారామచంద్ర ఆలయం

జగిత్యాలరూరల్, ఆగస్టు 28 : జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ ఎడ్ల అంగడి ప్రాంతంలో గల సీతారామచంద్ర దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి స్వాధీనం చేసుకున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల అంగడిప్రాంతంలో గల సీతారామ చంద్ర దేవాలయాన్ని దేవాదాయశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. గతంలో ప్రైవేట్ వ్యక్తులు ఎండోమెంట్‌కు చెందిన భూమిలో ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈమేరకు ఆలయ నిర్వహణ ప్రైవేట్ వ్యక్తుల చేతుల మీదుగా ఆలయ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయాన్ని పూర్తిగా ఎండోమెంట్ అధికారులు తమ పరిధి లోకి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం. రాజమౌళి, కరీంనగర్ డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ, ఈవో కాంతారెడ్డి, యం. విక్రమ్, సిబ్బంది ప్రవీణ్, కృష్ణతేజ రమేష్, రంజిత్, అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

ఎండపల్లి, ఆగస్టు 28: మండలంలోని గుళ్లకోట గ్రామంలో బుధవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తెలంగాణ భవన, కార్మిక సంక్షేమ మండలి వారి సౌజన్యంతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సతీమని కాంతా కుమారితో కలిసి మహిళలకు ఉచిత శిక్షణ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ప్రతి మహిళ ఉపయోగించుకోవాలన్నారు. శిక్షణ సమయంలో ఇబ్బందులుంటే దృష్టికి తేవాలన్నారు. మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి పాల్గొన్నారు.

సంపద వనాన్ని పరిశీలించిన అటవీ అధికారులు

కొడిమ్యాల, ఆగస్టు : 28 కొడిమ్యాల గ్రామ శివారులోని సంపద వనాన్ని బుధవారం సాయంత్రం ఎఫ్ఆర్వో అనిత చౌల, అహ్మద్ రాజా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గేటు, ఫెన్సింగ్, ఆర్చీని పరిశీలించారు. అనంతరం పెద్ద మొక్కలను నాటాలను సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో డీఆర్‌డీఏ ప్లాంటేష్ మేనేజర్ నరేష్, పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్, ఏపీవో సతీష్, ఎంపీవో వాసవి, ఈజీఎస్ ఈసీ రమాపతి, టీఏలు భువన్, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

బీర్‌పూర్,ఆగస్టు 28: మండల పాఠశాలల క్రీడా పోటీలు సెప్టెంబరు 2నుంచి 4వ తేదీ వరకు జరుగనున్నట్లు ఎంఈవో వాసం భీమయ్య బుధవారం తెలి పారు. పోటీలు కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. వివరాలకు పీడీ లక్ష్మన్ సెల్ నెంబర్:9866991606, పీడీ మంజుల ధరణి సెల్ నెంబర్: 9573385169 సంప్రదించాలని తెలిపారు.

బాలికల ఆటల పోటీలు ప్రారంభం

మల్యాల, ఆగస్టు 28: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం మండల బాలికల అండర్-14, అండర్-17 ఆటల పోటీలను ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయులు విశ్వప్రసాద్, అంజయ్య, బాబా లక్ష్మీ, గంగసాగర్, శ్రీనివాస్, నవీన్, బాణేష్, మహేష్, రేష్మ పాల్గొన్నారు. గురువారం బాలురకు పోటీలు ఉంటాయని అన్నారు. అనంతరం ఈ నెలాఖరులో పదవి విరమణ పొందుతున్న ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్‌ను ఎంఈవో, మండలంలోని పీఈటీలు సన్మానించారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

రాయికల్, ఆగస్టు 28: మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. శివాజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలని కోరారు. యూత్ అధ్యక్షుడు బలుసు రంజిత్ పటేల్, ఉపాధ్యక్షులు వాకటి గంగారెడ్డి, గూగుల్ పరశురాం, కోశాధికారి కుంభం మహేష్, ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి వెంకటేష్, ఐలవేని నరేందర్ పాల్గొన్నారు.